# పద్మ భూషణ్ పుల్లెల గోపిచంద్

## తెలుగు పర్సన్ ఆఫ్ ద ఇయర్

క్రికెట్ బ్యాట్ పట్టుకుందామనుకున్న ఆ కుర్రాడు... అన్నయ్య సలహాతో షటిల్ బ్యాట్ ఎంచుకున్నాడు.

బ్యాట్‌మారినా ఆటపట్ల అతనికి ఉన్న క్రేజ్‌ఏమాత్రం తగ్గలేదు.

ఎంచుకున్న క్రీడ ఏదైనా తన సత్తా ఏంటో చూపించాలనుకున్నాడు. దేశం గర్వించదగ్గ విజయాలు సాధించాడు.

ఆ కుర్రాడు ఎవరోకాదు... భారతీయుల అభిమాన బ్యాడ్మింటన్‌ప్లేయర్, తిరుగులేని కోచ్ పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్.

1973 నవంబర్ 16 ప్రకాశంజిల్లా నాగండ్లలో జన్మించారు గోపించంద్. తండ్రి సుభాష్ చంద్ర, తల్లి సుబ్బరావమ్మ.

హైదరాబాద్‌ఎవి కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసిన గోపిచంద్, చదువుతో పాటు తనలో ఉన్న బ్యాడ్మింటన్‌ప్లేయర్‌ను సానబెడుతూ వచ్చారు.

పదిహేడేళ్ల వయసులోనే ఇండియన్‌కంబైన్డ్ యూనివర్సిటీస్‌బ్యాడ్మింటన్‌టీమ్‌కి కెప్టెన్‌గా పనిచేసిన గోపిచంద్...

మొదట్లో ఎస్.ఎమ్.ఆరిఫ్‌దగ్గర కోచింగ్ తీసుకొని ఆ తర్వాత ప్రకాశ్‌పదుకునె అకాడమీలో చేరారు.

రాకెట్‌పట్టుకుని కోర్టులోకి దిగింది మొదలు విజయాల పరంపర కొనసాగించిన ఈ భారత క్రీడాకారుడు, 1996 నుంచి వరుసగా ఐదేళ్లు నేషనల్‌బ్యాడ్మింటన్‌ఛాంపియన్‌షిప్‌అందుకొని... స్టార్‌ప్లేయర్‌రికార్డులకెక్కారు.

2001, బ్యాడ్మింటన్‌ప్లేయర్‌గా గోపిచంద్‌కెరీర్‌ను మలుపుతిప్పిన సంవత్సరం.

అంతవరకు ఒకే ఒక్క భారత క్రీడాకారుడికి సాధ్యమైన ఆల్ ఇంగ్లండ్‌ఓపెన్‌ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొని, రెండు దశాబ్దాల తర్వాత ఆ ఘనత సాధించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు గోపించంద్. అతను సాధించిన ఆ విజయాన్ని చూసి తెలుగునాట ఎంతోమంది రాకెట్‌పట్టుకున్నారు. గొప్ప క్రీడాకారులుగా ఎదిగారు.

ఆటనుంచి రిటైర్‌అవ్వడం అంటే ఆటను వదిలేయడం కాదు. గోపిచంద్‌తనకంటే గొప్ప క్రీడాకారులను తయారుచేయాలనుకున్నారు. తనకు సాధ్యం కాని విజయాలను తన శిక్షణ ద్వారా ఈ దేశానికి అందిచాలనుకున్నారు. ఆ ఆలోచనే 2008లో గోపిచంద్‌బ్యాడ్మింటన్‌అకాడమీగా అవతరించింది. దేశంలో బ్యాడ్మింటన్‌క్రీడకు కొత్త వెలుగు తెచ్చింది.

2012, 2016 ఒలింపిక్స్‌లో దేశానికి రెండు ఒలింపిక్‌పతకాలు అందించిన బ్యాడ్మింటన్‌క్రీడాకారులు ఈ అకాడమీకి చెందినవారే. ప్రపంచ వేదికపై మరుపురాని క్రీడాకీర్తికి కారణమైన గోపిచంద్‌పై దేశమంతా ప్రశంసల వర్షం కురిసింది. సైనానెహ్వాల్, పివి సింధు, కశ్యప్, కిడాంబి శ్రీకాంత్‌వంటి అద్భుతమైన క్రీడాకారులు మరింతమందిని దేశానికి అందించే పనిలో నిమగ్నమై ఉన్నారు పుల్లెల. అర్జున, రాజీవ్‌ఖేల్‌రత్న, ద్రోణాచార్య వంటి ప్రతిష్మాత్మక అవార్డులు అందుకున్న ఈ బ్యాడ్మింటన్‌గురువుని భారత ప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించింది.

ఒక తెలుగువాడిగా ఎంచుకున్న క్రీడలో ప్రపంచ ప్రఖ్యాతి చెంది, కోచ్‌గా గురువును మించిన శిష్యుల్ని అందిస్తూ, తన అకాడమీని విజయాల చిరునామాగా మార్చిన, చీఫ్‌నేషనల్‌కోచ్‌ఫర్ ఇండియన్‌బ్యాడ్మింటన్‌టీమ్‌పుల్లెల గోపిచంద్‌ను సాక్షి ఎక్స్‌లెన్స్‌అవార్డ్స్ 2017 తెలుగు పర్సన్‌ఆఫ్‌ద ఇయర్‌గా సత్కరిస్తోంది సాక్షి.